క్లుప్తంగా

కేంద్ర మంత్రి సంజయ్‌ని కలిసిన నాయకులు



బండి సంజయ్‌ని సన్మానిస్తున్న నాయకులు

గన్నేరువరం: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం కరీంనగర్‌లో కలిసి శాలువాతో సన్మానించారు. మండలం నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధిత మంత్రి దృష్టికి విషయం తీసుకెళ్లిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలారం శ్రీమల్లికార్జునస్వామి పట్నాలు పురస్కరించుకొని భక్తుల సౌకర్యం కోసం సీసీ రోడ్డు వేయడానికి రూ.25 లక్షల నిధులు కేటాయించాలని కోరుతూ ఆలయ చైర్మన్ వరాల పర్శరాములు ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. మైలారం మున్నూరుకాపు సంఘం భవన ప్రహరీ, స్నానపు గదులు, మూత్రశాలలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని సంఘం నాయకులు మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మాజీ సర్పంచులు సొల్లు అజయ్‌వర్మ, జక్కనపల్లి సత్తయ్య, గువ్వ వీరయ్య, సహకార సంఘం డైరెక్టర్ పురంశెట్టి బాలయ్య, మర్రి వెంకటమల్లు, తోట శ్రీని వాస్, పురంశెట్టి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలు నిర్మించాలి

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటంతోపాటు ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు గుంతల్లోకి చేరుతోంది. దీంతో జమ్మికుంట నుంచి పరకాల, భూపాలపల్లికి వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల నాయకుడు వంగరామకృష్ణ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరుపక్కల శాశ్వత డ్రైనేజీలు నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈవిషయమై కలెక్టర్ స్పందించి ఆర్అండ్‌బీ, డీపీవో అధికారులను రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారని తెలిపాడు.

ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి కిషోర్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తప్పుడు పత్రాలు తయారు చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చొప్పదండి: రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిచాలని బీఆర్‌ఎస్‌వై నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పాఠశాల ఎదుట నేతలతో కలిసి నిరసన తెలిపారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. వెంట మారం యువరాజ్ యాదవ్, పొరండ్ల నితీశ్ కుమార్, సిరవేణి శ్రీకాంత్, నరేశ్ రావణ్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు



ఎంఈవో రామయ్యను సన్మానిస్తున్న డీటీఎఫ్ నాయకులు

గన్నేరువరం: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) గన్నేరువరం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం 2024–25 విద్యాసంవత్స సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు, జోన్ కన్వీనర్ కాసుగంటి రాజమౌళి హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సర్వీసు, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మండల విద్యాధికారి రామయ్యను శాలువాతో సన్మానించారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

కరీంనగర్‌రూరల్: గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీఆర్‌డీవో శ్రీధర్ కోరారు. కరీంనగర్ మండలంలో గతేడాది ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహణ కోసం ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశారు. ఈనెల 24 నుంచి 29 వరకు ఆయా గ్రామాల్లో తనిఖీ బృందాలు పనులను పరిశీలించి నివేదికను రూపొందించాయి. సోమవారం కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి డీఆర్‌డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల వారీగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఉపాధి పనుల నివేదికను చదివి విన్పించారు. మొత్తం 17 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.3,66,02,356 విలువైన పనులు పూర్తి చేయగా.. రూ.40వేలు తేడా వచ్చింది. ఆడిటింగ్‌తో తేడా వచ్చిన నిధులను సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు చెల్లించాలని డీఆర్‌డీవో ఆదేశించారు.

న్యూ ఇయర్ | వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి





హుజూరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు, కేశవపట్నంలో సీఐ వెంకట్

హుజూరాబాద్: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జి అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్ల మీద న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవద్దని, మండల పరిధిలో నాలుగు బృందాలుగా ప్రత్యేక డ్రైవ్, వాహనాల తనిఖీ, డ్రంకెన్‌డ్రైవ్ కార్యక్రమాలు చేపడుతామన్నారు. తనిఖీల్లో సీఐ తిరుమల్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శంకరపట్నం: న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ సూచించారు. మండంలోని కేశవపట్నంలో సోమవారం రాత్రి వాహనాలు తనిఖీ, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు రవి, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: రోడ్లమీద కేక్ కట్ చేయడం, డీజేలతో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని ఎస్సై బి. రాజేశ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని సూచించారు.



గంగాధర: ర్యాలపల్లి గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న అధికారులు

పౌరహక్కుల దినోత్సవం

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రహీం, పంచాయతీ ప్రత్యేకాధికారి రాజేశ్ పలువురు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని ర్యాలపల్లి గ్రామంలో అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో నిర్వహించిన సమావేశంలో అధికారులు, సంఘం నాయకులు గ్రామ సమస్యలపై చర్చించారు. సమావేశంలో తహసీల్దార్ అనుపమరావు, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ ప్రవీణ్, నాయకులు మల్యాల వినయ్, బెజ్జంకి ఇషాక్, దేవ శ్రీనివాస్, ద్యావ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ముత్తారంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ సమస్యలను ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎస్సై రవి, ఏవో వెంకటేశం, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పూర్తి చేయాలి

సీపీ అభిషేక్ మహంతి

చొప్పదండి: పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి అన్నారు. చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరేబీతో కలిసి సోమవారం సందర్శించారు. సైబర్ నేరాలు, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలకు పోలీసు అధికారులను నియమించాలని సూచించారు. విసిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రికార్డులను సరైన విధానంలో నిర్వహించాలని, నమోదైన కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో పొందు పరచాలని, స్టేషన్ ఆవరణలోని వాహనాల వివరాలను తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. నిజాయతీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనసరని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికపై ప్రత్యేక నిఘా ఉండాలని కోరారు. వెంట సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్ఐ గొల్లపల్లి అనూష, తదితరులు పాల్గొన్నారు.



పట్టుకున్న వాహనాలను పరిశీలిస్తున్న సీపీ

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు



అవగాహన సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐ విజయభాస్కర్, సిబ్బంది, టీచర్లు

గంగాధర: యువత మత్తుపదార్థాలకు బానిసైతే భవిష్యత్ అంధకారం అవుతుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై. విజయభాస్కర్ సూచించారు. మండలంలోని గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, శ్రద్ధగా చదువుతూ కలలను సాకారం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాకతీయ హైస్కూల్(సీబీఎస్ఈ) ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఎక్స్‌లెన్సీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నేషనల్ మోటివేటర్ ఎం.వి.ఎస్ కశ్యప్ హాజరై మాట్లాడారు. పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇంగ్లిష్ ఎక్స్‌లెన్సీ కార్యక్రమంలో సందేశాలు ఇవ్వడం అభినందించాల్సిన విషయమన్నారు. కాకతీయ విద్యా సంస్థల అధినేత అవిర్నేని సుధాకర్‌రావు మాట్లాడుతూ.. జమ్మికుంట ప్రాంతంలో అత్యుత్తమ ప్రమాణాలతో సీబీఎస్ఈ పాఠశాలను ప్రారంభించామని, విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

సంఘాలు- నియామకం

హుజూరాబాద్: టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా సంబి భరణి కుమార్, కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా వేల్పుల సునీల్ కుమార్, దాడుల నివారణ కమిటీ సభ్యుడిగా చిలుకమారి సత్యరాజ్, స్పోర్ట్స్ అండ్ కల్చరర్ కమిటీ సభ్యుడిగా బొడ్డు శ్రీనివాస్‌ను నియమించినట్లు టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి నలుగురికి అవకాశం కల్పించిన జిల్లా కార్యవర్గానికి, జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డీటీఎఫ్ కార్యవర్గం

డీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నికల అధికారులు కానువంటి రాజమౌళి, సీహెచ్ వెంకట నర్సింహారెడ్డి, పొన్నాల రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాముల నరేందర్, ఉపాధ్యక్షుడిగా ఆర్. సాయి శిరిష, ఆర్. రజనీకాంత్‌రెడ్డి, కె. లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శిగా బద్దం సురేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎండీ ఇస్తాకర్ అలీ, పి. గంగ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్. భాగ్య, సభ్యులుగా భాగ్యలక్ష్మి, జిల్లా కౌన్సిలర్‌గా ఆర్. వేణుగోపాల్, జి. శ్రీనివాస్ నియామకమయ్యారు.

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ శ్రీవెంకటేశ్వర లేబర్ యూనియన్ అధ్యక్షుడిగా ముద్దం కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రామడుగు రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా దాసరి స్వామి, సహాయ కార్యదరిర్శగా రామడుగు కనుకయ్య, కోశాధికారిగా బత్తుల వెంకటి, గౌరవ సభ్యులుగా బత్తుల లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు.

మనుమయ సంఘం

మండలంలోని గుమ్లాపూర్‌లో శ్రీవెంకటేశ్వర మనుమయ సంఘం అధ్యక్షుడిగా ఉదారం సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా ఉదారం తిరుపతిచారి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఉదారం కనుకచారి, కోశాధికారిగా ఉదారం వెంకటస్వామి, సభ్యులుగా శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మణచారి, వేణు, మహేందర్, చంద్రమౌళి, శంకరయ్య నియామకమయ్యారు.

వీణవంక: సగర సంఘం జిల్లా కార్యవర్గాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పర శేఖర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కట్ట రాజు, కోశాధికారిగా కాటిపెల్లి కుమారస్వామిని నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సగరులను ప్రభుత్వం విస్మరించిందని, ఐక్యంగా ముందుకెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం, రాష్ట్ర కోశాధికారి కుమారస్వామి, ఉపాధ్యక్షులు భిక్షపతి, మహిళ విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, యువజన విభాగం అధ్యక్షలు సురేశ్ ఉన్నారు.

భూమిపూజ

హుజూరాబాద్: పట్టణంలోని ఏడో వార్డులో రూ.నాలుగు లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి వీధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజు, కౌన్సిలర్లు తిరుమల్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

నేడు ఎల్ఎండీ నీటి విడుదల

తిమ్మాపూర్: దిగువ మానేరు జలాశయం నుంచి ఆయకట్టుకు కాకతీయ కాల్వద్వారా మంగళవారం నీటిని విడుదల చేయనున్నట్లు ఎస్సారెస్పీ అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు కలెక్టర్ పమేలా సత్పతి నీటిని విడుదల చేస్తారని వివరించారు.

క్రీడా వార్తలు



రామడుగు: విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న ఎంఈవో వేణుకుమార్



గంగాధర: సాధించిన పతకాలతో విద్యార్థులు



ఇల్లందకుంట: బహుమతులతో విద్యార్థులు



గంగాధర: ఎంపికైన సందీప్‌కృష్ణ



రామడుగు: అభినందిస్తున్న ఉప్పల శ్రీనివాస్



చొప్పదండి: అభినందిస్తున్న హెచ్‌ఎం రాజిరెడ్డి

రామడుగు: మండలంలోని వెలిచాల సరస్వతి పాఠశాలవిద్యార్థులు విశ్వం ఎడ్యూటెక్ నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో సత్తా చాటారు. వేదిక్ మ్యాథ్స్ లెవల్ -1లో వీర్ల అస్మిత, అబాకస్ జూనియర్ లెవల్-2లో మొగుళ్ల శాన్విక, విజ్వలైజేషన్ జూనియర్ లెవల్ -1లో మేకల భవిష్య జోనల్ స్థాయిలో చాంపియన్ ట్రోఫీలు గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం తెలిపారు. కన్సోలేషన్ విభాగంలో అబాకస్‌లో బుర్ర సంకీర్తన, సిరిపురం వేదాంత్, వేదిక్ మ్యాథ్స్‌లో దైవాల క్రాంతిదీప్ బహుమతులు గెలుపొందారని, పోటీల్లో ప్రతిభను చూపిన విద్యార్థులను సోమవారం అభినందించారు.

గంగాధర: మండలంలోని గర్షకుర్తికి చెందిన సరస్వతి విద్యార్థి సందీప్‌కృష్ణ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి తెలిపారు. విశ్వం ఎడ్యుకేషన్ నిర్వహించిన జోనల్ లెవల్ అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి చాంపియన్ ట్రోఫీ, కొండబత్తిని రితేష్ కాన్సొలేషన్ బహుమతి గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

యోగా కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో...

బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా, కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో గంగాధర మండలం రంగరావుపల్లి ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలతో పాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, శశిధర్, డీన్ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి: సీఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారని 31 నుంచి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు సీహెచ్ కృష్ణ, టి. తరుణ్‌కుమార్‌ను హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి, వ్యాయామ టీచర్ కె.కృష్ణ అభినందించారు.

సాంఘికశాస్త్ర ప్రతిభా పోటీలు

రామడుగు: మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు సాంఘీకశాస్త్ర మండల స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ మాట్లాడుతూ.. ప్రతిభా పోటీలు రానున్న పరీక్షలు రాసే విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా మారుతాయన్నారు. పోటీల్లో ఎస్. అభిలాశ్(రుద్రారం), సాయిగణేశ్ (గోపాల్‌రావుపేట), హరిప్రియ, లిఖిత, హర్షిత(రామడుగు) విజేతలు కాగా ప్రశంసా పత్రాలు అందజేశారు. వచ్చే జనవరి 4న జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. సాంఘీక శాస్త్రం ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవధూత శ్రీనివాస్, మండల ఆర్గనైజర్ కోట సమ్మయ్య, హెచ్‌ఎం రమాదేవి, అనితకుమారి, అపర్ణాదేవి, వీణాదేవి పాల్గొన్నారు.

చొప్పదండి: మండల కేంద్రంలో సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఎంఈవో శ్రీనివాస్ దీక్షిత్ మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు అందించారు. ర్యక్రమంలో ఫోరం బాధ్యులు కుమార్, శ్రీనివాస్, అంజయ్య, కనుకయ్య, సావిత్రి, పుష్పలత పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పోటీలను వంతడ్పుల పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.మల్లారెడ్డి, ఇల్లందకుంట స్కూల్ అసిస్టెంట్ ఏ.మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. ఇల్లందకుంట పాఠశాల విద్యార్థులు ఎం.నాగరాజు ప్రథమ స్థానం, ద్వితీయస్థానం గణేష్, తృతీయస్థానం సీహెచ్. అఖిలేశ్వర్ కై వసం చేసుకున్నారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఉప్పుల శ్రీచక్ర, ఎం.అనుదీప్, ద్వితీయస్థానం మోడల్ స్కూల్ టేకుర్తి కైవసం చేసుకొని జిల్లా ప్రతిభా పరీక్షలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఇల్లందకుంట హెచ్‌ఎం కే. జయప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సాంఘీక శాస్త్ర పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఇంగ్లిష్‌మీడియంలో సోహా, శశాంక్, మహేశ్, తెలుగు మీడియంలో శ్రీశాంత్, సాగర్, హకీంబాబా, మోడల్‌స్కూల్, కేజీబీవీ విశభాగంలో రిషిత, శ్రీనిధి ఎంపికయ్యారన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఎంఈవో మధుసూదనాచారి, మండల నోడల్ అధికారి, శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. సాంఘీక శాస్త్రం ప్రాధాన్యతను వివరించారు.

చిగురుమామిడి: చిగురుమామిడి జెడ్పీఎస్ఎస్‌లో పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ జెడ్పీపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుర్తి జెడ్పీఎస్ఎస్ నుంచి ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ బహుమతి సీహెచ్ రిషిత, ద్వితీయ బహుమతి బి. మేఘన–జెడ్పీఎస్ఎస్ చిగురుమామిడి, తృతీయ బహుమతి కె. శివకుమార్ జెడ్పీఎస్ఎస్ నవాబుపేట్ గెలుపొందారు. తెలుగు మీడియం నుంచి జె. సాయిచరణ్ ప్ర థమ బహుమతి జెడ్పీఎస్ఎస్ ముదిమాణిక్యం, ద్వితీయ బహుమతులు జి.అక్షర చిన్నముల్కనూర్ ఆదర్శ పాఠశాల, సాత్విక కేజీబీవీ గెలుపొందినట్లు మండల విద్యాధికారిణి పావని తెలిపారు. ఆయా ఉన్నత పాఠశాలల సాంఘీక శాస్త్ర టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

గీత కార్మికునికి గాయాలు

రామడుగు: మండలంలోని వెలిచాలకు చెందిన గీత కార్మికుడు నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్ (56) తాటిచెట్టు పైనుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. సోమవారం కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కుతుండగా కిందపడిపోయాడు, తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఇరువర్గాలపై కేసు

దేశరాజ్‌పల్లి గ్రామ బస్టాండు వద్ద ఇరువర్గాలు కర్రలతో దాడులు చేసుకోవడంతో కేసు నమోదు చేశామని ఎస్సై వి. శేఖర్ తెలిపారు. ఆదివారం రాత్రి కొత్తపల్లికి చెందిన యువకులు, దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు దాడి చేసుకున్నారు. ఇరువర్గాలు సోమవారం ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బోరుబావి కేసింగ్ ధ్వంసం

జమ్మికుంట: కోరపల్లి బాలుర ప్రభుత్వ పాఠశాలలోని బోరుబావి కేసింగ్‌ను గుర్తు తెలియన దుండగులు ఆదివారం రాత్రి ధ్వంసం చేశారు. పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు బోరుబావి కేసింగ్‌ను ధ్వంసం చేశారని, రాత్రివేళ పాఠశాల ఆవరణలో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రిన్సిపల్ సమ్మయ్య, గ్రామస్తుడు గండి రంజిత్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మద్యం పట్టివేత

పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సీఐ రవి పట్టుకున్నారు. రూ.5210 విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

హుజూరాబాద్: పట్టణ శివారులోని బస్‌డిపో క్రాస్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. ఇప్పలనర్సింగాపూర్‌కు చెందిన పరకాల శ్రీనివాస్, ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన గాజె రాజ్‌కుమార్ బైక్‌పై వెళ్తుండగా బస్‌డిపో క్రాస్ వద్ద వాహనం అదుపు తప్పడంతో గుంతలో పడిపోయారు. క్షతగాత్రులను వెంటనే హుజూరాబాద్ ఆసుపత్రికి మెరుగైన చికిత్సకు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.



మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థుల క్షేత్ర సందర్శన

హుజూరాబాద్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి జీపీ పరిధిలోని నాగార్జున డెయిరీని సోమవారం మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సందర్శించారు. పాల పదార్థల, యంత్రాల పనితీరును అడిగి తెలుసుఉకన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మందారపు సంపత్, సైన్స్ టీచర్ అకినపల్లి ప్రవీణ్, డెయిరీ డైరెక్టర్ గణేష్‌రావు, ఏజీఎం సుధాకర్, మేనేజర్ శ్రీనివాస్, సంతోష్ ఉన్నారు.

బహిరంగ సభకు తరలిన నాయకులు



చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల నుంచి నల్లగొండలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పయనమయ్యారు. సోమవారం చిగురుమామిడి మండల సీపీఐ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి ఆధ్వర్యంలో దాదాపు 500 మంది తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు బోయిని అశోక్, చాడ శ్రీధర్‌రెడ్డి, ముద్రకోల రాజయ్య, తేరాల సత్యనారాయణ, గూడెం లక్ష్మి, అందె చిన్నస్వామి, బొలుమల్ల రాజమౌళి తదితరులు ఉన్నారు.